http://www.agnidharanews.com
# అగ్నిధార
ఆదివారం 8 డిసెంబర్ 2024
నిజాల నిప్పు కణిక
ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్
పేజీలు : 5 వెల : 5/-
Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




## మా అడ్డాకు వచ్చి అడ్డగోలుగా
# మాట్లాడొద్దు



- ఎడాదిలో 21కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర మా కాంగ్రెస్ పార్టీది
- దేశంలోనే మొదటి ఏడాదిలో 55వేల 143 ఉద్యోగాలు ఇచ్చింది ఒక్క తెలంగాణలోనే
- అది నిరూపిస్తే.. ఢిల్లీ నడిబజార్‌లో క్షమాపణ చెబుతా.. సీఎం సంచలన వ్యాఖ్యలు
- ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ పార్టీదే
- మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం..
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష హోదా పోషించాడా?

**నల్గొండ**

నల్గొండ కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీకి సవాల్ విసిరారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తాము ఇచ్చిన ఉద్యోగాలు ఎక్కడైనా ఇస్తే.. ఢిల్లీ నడిబజార్ లో వచ్చి క్షమాపణ చెబుతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలోనే మొదటి ఏడాదిలో 55వేల 143 ఉద్యోగాలు ఇచ్చింది ఒక్క తెలంగాణలోనేనని అన్నారు. ఈ క్రమంలోనే మా అడ్డాకు వచ్చి అడ్డగోలుగా మాట్లాడొద్దని కేంద్ర మంత్రి నడ్డాను హెచ్చరించారు. ఎడాదిలో 21కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర మా కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే - మిగతా3లో



## మోదీని చంపుతామంటూ బెదిరింపు మెసేజ్

- రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి ఫోన్ కాల్ వచ్చినట్టు గుర్తించాం
- నిందితుడిని పట్టుకునేందుకు పోలీసు బృందాన్ని వెంటనే అక్కడికి పంపామని అధికారుల వెల్లడి
- ప్రధాని మోదీని టార్గెట్‌గా చేసుకుని ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు బాంబు పేలుడుకు పథకం వేసినట్టు ఆ మెసేజ్
- మెసేజ్ పంపిన వ్యక్తి మానసిక స్థిమితం కోల్పోవడం కానీ, మద్యం తాగిన మైకంలో కానీ ఉండవచ్చని అనుమానం

## 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు
# కేసీఆర్‌కు ఆహ్వానం



**హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన జరిగే.. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందానికి మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశిధర్ రావు తదితరులు సాదర స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లంచ్ ఆతిథ్యమిచ్చి కేసీఆర్ గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులున్నారు.



## అమిత్ షా ఎన్నికల్లో బిజీగా ఉన్నారు

- గ్యాంగ్‌స్టర్ల నియంత్రణలో ఢిల్లీ ఉంది
- 'ఢిల్లీలో శాంతిభద్రతల బాధ్యత అమిత్ షాపై ఉంది
- షూటర్లను అరెస్టు చేస్తున్నప్పటికీ వెనుక ఉన్న సూత్రధారులు ఇంకా పరారీలో ఉన్నారు'
- ఢిల్లీలో హత్యలపై అరవింద్ కేజ్రీవాల్ మండిపాటు

# మరో 15 ఏళ్లు కాంగ్రెస్సే

- తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్
- ఈ ఐదేళ్లు కాదు.. రానున్న మరో పదేళ్ల తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది
- ఏడాది పాటు అద్భుతమైన పాలన అందించాం
- రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధమైంది
- లోకల్ బాడీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటాం



**హైదరాబాద్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంది. నేతలంతా విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఈ ఐదేళ్ళు కాదు.. రానున్న మరో పదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు.ప్రభుత్వం. ఏడాది పాటు అద్భుతమైన పాలన అందించామన్నారు. రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. వాటిని త్వరలో అమలు చేస్తామన్నారు. మా ప్రభుత్వానికి ఇప్పటికైతే ఐదుకి 4. 5 మార్కులు ప్రజలు ఇస్తున్నారని వివరించారు. ఈసారి గ్రేటర్‌లో కాంగ్రెస్‌దే హవా ఉండబోతోందన్నారు టీపీసీసీ. లోకల్ బాడీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్ళు కాదు రానున్న 10 నుంచి 15 ఏళ్లు సుస్థిరంగా కాంగ్రెస్ పార్టీ - మిగతా3లో



## హిమాచల్‌ను వణికించిన వరుస భూకంపాలు

- స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు కంపించిన భూమి
- రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడి
- తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది.



## ప్రమాణ స్వీకారానికి మహారాష్ట్ర ప్రతిపక్ష ఎమ్మెల్యేల నిరాకరణ

- మాకు ఈవిఎంలపై అనుమానాలున్నాయి.
- ఎన్నికల్లో జరిగిన మోసానికి నిరసనగా మేము ఈ రోజు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నాం
- ప్రజాస్వామ్య వ్యవస్థ హత్య చేస్తున్నారు
- ఉద్ధవ్ శివసేన పార్టీకి చెందిన ఆదిత్య ఠాక్రే



## అధికారం మాత్రమే పోయింది

- బీఆర్ఎస్‌పై ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు : కేటీఆర్
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది
- గాంధీ భవన్ బోసిపోతోంది తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది
- సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు.

## తెలంగాణలో మార్పు
# బీజేపీతోనే సాధ్యం

- అబద్ధాలతో అధికారంలోకి.. కాంగ్రెస్‌పై నడ్డా ఫైర్
- అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది
- ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోంది
- ప్రజల వికాసానికి బీజేపీ పని చేస్తుంది
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్న నడ్డా..



**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. శనివారం నాడు సరూర్‌నగర్‌లోని బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందన్నారు. ప్రజల వికాసానికి బీజేపీ పని చేస్తుందని చెప్పారు నడ్డా. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్న నడ్డా.. లోక్‌సభ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. విపక్షాలన్నీ ఏకమైనప్పటికీ మూడోసారి మోదీని గెలిపించారన్నారు. 70 ఏళ్లుగా ప్రభుత్వ వ్యతిరేకత గురించి వింటూ వచ్చామని.. మోదీ పాలనపై మాత్రం ఇంత వరకూ ఆ మాట లేదని నడ్డా చెప్పుకొచ్చారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తోందన్నారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే - మిగతా3లో

# ప్రమాణ స్వీకారానికి మహారాష్ట్ర ప్రతిపక్ష ఎమ్మెల్యేల నిరాకరణ



**ముంబై :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరుగనుంది. కానీ ప్రమాణ స్వీకారం చేయడానికి ప్రతిపక్ష మహావికాస్ అఘాడి కూటమికి చెందిన ఎమ్మెల్యేలు నిరాకరించారు. ఎన్నికల్లో మోసం జరిగిందని.. ఈవిఎం ఓటింగ్ మెషీన్లు టాంపిరింగ్ చేసి మహాయుతి పార్టీలు మోసపూరితంగా విజయం సాధించారని ఆరోపణలు చేస్తూ.. తాము ఎన్నికల్లో నిరసనగా ప్రమాణా స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామని ఉద్ధవ్ శివసేన పార్టీకి చెందిన ఆదిత్య ఠాక్రే తెలిపారు. "ఈ రోజు మా పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయరు. మాకు ఈవిఎంలపై అనుమానాలున్నాయి. ఎన్నికల్లో జరిగిన మోసానికి నిరసనగా మేము ఈ రోజు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థ హత్య చేస్తున్నారు." అని ఆదిత్య ఠాక్రే అన్నారు. మహారాష్ట్రలో శనివారం నుంచి మూడు రోజుల పాటు కొత్తగా ఏర్పడిన అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. ఈ సమావేశంలో మొత్తం 288 మంది ఎమ్మెల్యేలు పాల్గొంటారు. ఇప్పటికే ప్రొటమ్ స్పీకర్ గా ఎమ్మెల్యే కాళిదాస్ కొలంబకర్ ని నియమించారు. మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ శుక్రవారం డిసెంబర్ 6, 2024న బిజేపీ సీనియర్ ఎమ్మెల్యే కొలంబకాని ప్రొటెమ్ స్పీకర్ నియమించారు. శనివారం ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు గవర్నర్ రాధాకృష్ణన్ ప్రసంగంతో ప్రారంభమవుతాయి. అసెంబ్లీ కొత్త స్పీకర్, కొత్త ప్రభుత్వం మెజారిటీ విశ్వాస పరీక్ష కూడా జరుగుతుంది. కొత్త స్పీకర్ చేత ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకార కార్యక్రమం కూడా జరుగుతుంది. అయితే ఈ సమావేశాలను ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమిలోని కాంగ్రెస్, శరద్ పవార్ ఎన్సీపీ, ఉద్ధవ్ శివసేన పార్టీలక చెందిన ఎమ్మెల్యేలందరూ బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. "ఈ ఎన్నికల ఫలితాలు అనుమాస్పదంగా ఉన్నాయి. అసలు ఈ ఎన్నికల ప్రక్రియపైనే చాలా మంది ప్రశ్నిస్తున్నారు. ప్రజలు సంతోషంగా లేదరు. ఏదో తప్పు జరిగింది." అని కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ్ వాడెట్టివార్ ఆగ్రహంగా అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి అనూహ్య విజయం సాధించింది. కూటమిలోని బిజేపీ, షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీ.. ఈ మూడు పార్టీలు కూడా భారీ మెజారిటీతో గెలుపొందాయి. నవంబర్ 20న జరిగిన ఎన్నికల్లో మొత్తం 288 అసెంబ్లీ సీట్లకు గాను మహాయుతి కూటమి 230 సీట్లపై విజయం సాధించింది. ఇటీవలే మహాయుతి కూటమి తరపున బిజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా రావడంపై మహావికాస్ అఘాడీ కూటమి నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల తరువాత కూడా నిబంధనల ప్రకారం.. ప్రభుత్వ ఏర్పాటు కోసం మెజారిటీ ఎమ్మెల్యేల జాబితా ప్రకటించకుండానే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేయడాన్ని ఆదిత్య ఠాక్రే తప్పుబట్టారు. నియమ నిబంధనలన్నీ ప్రతిపక్షాలకే వర్తిస్తాయా? అని నిలదీశారు.

# పట్టపగలు దారుణం..
# మార్నింగ్ వాక్ వెళ్లిన వ్యాపారిపై కాల్పులు, హత్య




ఢిల్లీలోని షహదారా ప్రాంతంలో శనివారం ఉదయం బుల్లెట్ల కాల్పులు చోటుచేసుకున్నాయి. షాహదారా విశ్వాస్ నగర్‌లో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఓ 52 ఏళ్ల వ్యాపారిని బైక్‌పై వెళ్తున్న దుండగులు కాల్చిచంపారు. దాదాపు 9 రౌండ్ల బుల్లెట్లు పేల్చారు. ఆ క్రమంలో అప్రమత్తమైన పలువురు ఆ వ్యక్తిని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే అతను చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ఇద్దరు దుండగుల కాల్పులు

మృతి చెందిన వ్యాపారి పేరు సునీల్ జైన్ (52). యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి మార్నింగ్ వాక్ ముగించుకుని ఇంటికి వెళ్తుండగా బైక్‌పై వెళ్తున్న ఇద్దరు దుండగులు ఆయనపై కాల్పులు జరిపారు. సీసీటీవీ ద్వారా నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. బైక్‌పై వెళ్తున్న దుండగులు సునీల్‌ను లక్ష్యంగా చేసుకుని దాదాపు 9 రౌండ్లు కాల్పులు జరిపారు. అయితే ఈ ఘటన ఎందుకు జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాల్పుల ఘటన నేపథ్యంలో ఆయా పరిసర ప్రాంతాల్లో భయాందోళన నెలకొంది.

జంగిల్ రాజ్

ఇప్పుడు షహదారాలో కాల్పులపై రాజకీయాలు కూడా వినిపిస్తున్నాయి. లా అండ్ ఆర్డర్ విషయంలో భారతీయ జనతా పార్టీపై ఆమ్ ఆద్మీ పార్టీ మరోసారి విరుచుకుపడింది. ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ, 'అమిత్ షా ఢిల్లీని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీని జంగిల్ రాజ్‌గా మార్చారని ఎద్దేవా చేశారు. ఇలాంటి ఘటనల వల్ల చుట్టుపక్కల ప్రజలు భయానక జీవితం గడుపుతున్నట్లు తెలిపారు. బీజేపీ ఢిల్లీలో శాంతిభద్రతలను కాపాడటం లేదని, ఢిల్లీ ప్రజలు ఏకమై తమ గళాన్ని వినిపించాలని కోరారు. ఫిబ్రవరి 2025లో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేశ రాజధానిలో పెరుగుతున్న నేరాలు ఆమ్ ఆద్మీ పార్టీతోపాటు ఇతర పార్టీలకు కూడా కీలకం కానున్నాయి.

కక్షలు ఉన్నాయా

ఉదయం 8:36 గంటలకు బైక్‌పై వెళుతున్న ఇద్దరు యువకులు ఓ వ్యక్తిని కాల్చివేశారని మాకు పీసీఆర్ కాల్ వచ్చిందని షహదారా డీసీపీ ప్రశాంత్ గౌతమ్ తెలిపారు. వారు 3 నుంచి 4 సార్లు కాల్చివేశారని పేర్కొన్నారు. సునీల్ జైన్ ఒక క్రాకరీ షాప్ యజమాని. ఆయనకు ఎలాంటి బెదిరింపులు లేవని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటన ఫార్ష్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వాస్ నగర్‌లో జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే హత్య చేసిన వారు పాత కక్షల కారణంగా చేశారా ఇంకేదైనా కారణం ఉందా అనేది తేలాల్సి ఉంది.

## హిమాచల్‌ను వణికించిన వరుస భూకంపాలు



హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.

భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

# అక్రమ గ్యాస్ సిలిండర్ గోదాములో పేలుడు



అక్రమంగా ఓ చోట గోదాములో ఎల్‌పీజీ సిలిండర్లను రీఫిల్లింగ్ చేస్తున్నారు. అదే సమయంలో ఆకస్మాత్తుగా భారీ పేలుడు సంభవించింది. దీంతో ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ట్రామా సెంటర్‌లో చేర్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్ లక్నోలోని దుబగ్గలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.

**పెద్ద శబ్ధంతో పేలుడు**

వారం రోజుల క్రితం మర్దాపూర్‌లో నివాసం ఉంటున్న రోహిత్ గుప్తా ఇంట్లో ఈ ఎల్‌పీజీ అక్రమ గోదాం నిర్మించినట్లు పలువురికి తెలిసినట్లు డీసీపీ వెస్ట్ ఓంవీర్ సింగ్ పేర్కొన్నారు. ఆ క్రమంలోనే వారు శుక్రవారం రాత్రి వాణిజ్య సిలిండర్ల నుంచి డొమెస్టిక్ సిలిండర్లకు గ్యాస్ రీఫిల్ చేస్తున్నారు. ఆ సమయంలో పెద్ద శబ్ధంతో పేలుడు సంభవించిందన్నారు. పేలుడు చాలా శక్తివంతంగా జరగడంతో ప్రజలు తమ ఇళ్లలో నుంచి బయటకు వచ్చారని తెలిపారు. అంతేకాదు పేలుడు కారణంగా గోదాములోని గోడలకు పగుళు కూడా ఏర్పడ్డాయని వెల్లడించారు.

**ఆడుకుంటున్న చిన్నారులకు**

ఈ ప్రమాదంలో నలుగురు కూలీలు తీవ్రంగా గాయపడగా, పక్కనే ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులకు కూడా గాయాలయ్యాయి. గాయపడిన వారిలో మోహిత్ గుప్తా (24), శోభిత్ గుప్తా (22), సోమనాథ్ విశ్వకర్మ (33), రంజిత్, దిశాన్ (5), అయేషా (7) ఉన్నారు. ఘటన అనంతరం గోదాం యజమాని అశోక్ గుప్తా అక్కడి నుంచి పరారయ్యాడు. అగ్నిమాపక దళం, పోలీసు బృందాలు ఘటనా స్థలం నుంచి భారీగా గ్యాస్ సిలిండర్లను గుర్తించినట్లు డీసీపీ తెలిపారు. అయితే గ్యాస్ సిలిండర్ పేలలేదని ఆయన అన్నారు. సిలిండర్ పగిలి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని, ప్రస్తుతం కేసు విచారణ జరుగుతోందన్నారు.

**పోలీసుల హస్తం ఉందా..**

మరోవైపు గోదాము యజమాని ఎవరికీ అనుమానం రాకుండా కార్మికులను తరచూ మార్చేవారని స్థానికులు అంటున్నారు. అక్రమ గోదాం గురించి స్థానిక పోలీసులకు తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ గోదాం నిర్వహణలో పోలీసుల హస్తం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ గ్యాస్ గోదాములను మూసివేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటు బాధ్యులైన అధికారులు, నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షిస్తే ఇలాంటి పరిణామాలే జరుగుతాయని అంటున్నారు. ప్రజలు ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసి, ఇటు కార్మికుల భద్రత, సమీపంలోని ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ఆరోపణల నేపథ్యంలో పోలీసులు ఎలా స్పందిస్తారో చూడాలి మరి.

## 'అమిత్ షా ఎన్నికల్లో బిజీగా ఉన్నారు'..




**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో నేరాలు పెరుగడంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల్లో బిజీగా ఉన్నారంటూ మండిపడ్డారు. గ్యాంగ్‌స్టర్ల నియంత్రణలో ఢిల్లీ ఉందని ఆరోపించారు. శనివారం దేశ రాజధానిలో వేర్వేరుగా రెండు హత్యలు జరుగడంపై కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఢిల్లీలో శాంతిభద్రతల బాధ్యత అమిత్ షాపై ఉంది. కానీ ఆయన ఎన్నికలతో బిజీగా ఉన్నారు. గ్యాంగ్‌స్టర్ల నియంత్రణలో ఢిల్లీ ఉంది. షూటర్లను అరెస్టు చేస్తున్నప్పటికీ వెనుక ఉన్న సూత్రధారులు ఇంకా పరారీలో ఉన్నారు' అని మీడియాతో అన్నారు. కాగా, కేంద్ర హోంశాఖ పరిధిలో పోలీసులు ఉన్న ఢిల్లీలో శాంతిభద్రతలు అస్తవ్యస్తంగా ఉన్నాయని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. నేరస్థులకు భయంలేకుండా పోయిందని అన్నారు. బెదిరింపు ఫోన్ కాల్స్ కారణంగా పలువురు వ్యాపారులు ఢిల్లీని వీడి పోతున్నారని తెలిపారు. 'ఢిల్లీలో మహిళలకు భద్రత లేదు. అత్యాచారాలు, హత్య కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఢిల్లీ ప్రజలను రక్షించడంలో ఢిల్లీ పోలీసులు విఫలమవుతున్నారు' అని కేజ్రీవాల్ ఆరోపించారు.

## మోదీని చంపుతామంటూ బెదిరింపు మెసేజ్



**ముంబై:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని చంపుతామంటూ ముంబై పోలీసులకు శనివారంనాడు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి ఫోన్ కాల్ వచ్చినట్టు గుర్తించామని, నిందితుడిని పట్టుకునేందుకు పోలీసు బృందాన్ని వెంటనే అక్కడికి పంపామని అధికారులు తెలిపారు. అధికారుల కథనం ప్రకారం, ముంబై ట్రాఫిక్ పోలీసు హెల్ప్‌లైన్‌కు శనివారం ఉదయం వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ప్రధాని మోదీని టార్గెట్‌గా చేసుకుని ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు బాంబు పేలుడుకు పథకం వేసినట్టు ఆ మెసేజ్‌లో ఉంది. దీంతో అప్రమత్తమైన అధికారులు నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని అజ్మీర్‌కు పంపారు. మెసేజ్ పంపిన వ్యక్తి మానసిక స్థిమితం కోల్పోవడం కానీ, మద్యం తాగిన మైకంలో కానీ ఉండవచ్చని అనుమానిస్తున్నారు. భారతీయ న్యాయసంహితలోని సంబధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. ముంబై పోలీస్ హెల్ప్‌లైన్‌కు బాంబు బెదిరింపు మెసేజ్‌లు రావడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ ఇలాంటి బెదిరింపు మెసేజ్‌లు రావడం, అవి ఉత్తవేనని తేలడం జరిగింది.

**సల్మాన్‌కు బెదిరింపులు**

కాగా, బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌ను చంపుతామంటూ 10 రోజుల క్రితం ముంబై ట్రాఫిక్ పోలీసులకు రెండు బెదిరింపు మెసేజ్‌లు వచ్చాయి. సల్మాన్ బతికుండాలంటే ఆయన రాజస్థాన్‌లోని బిష్ణోయ్ టెంపుల్‌కు వెళ్లి బిష్ణోయ్ కమ్యూనిటీకి క్షమాపణ చెప్పడం కానీ, రూ.5 కోట్లు చెల్లించడం కానీ చేయాలనే హెచ్చరిక సందేశం అందులో ఉంది. సల్మాన్ ఆ పని చేయకుంటే ఆయనను అంతమొందిస్తామని, బిష్ణోయ్ గ్యాంగ్ ఇప్పటికీ సజీవంగానే ఉందని కూడా తెలిపింది.

## ఎంవీఏకు షాక్.. కూటమి నుంచి వైదొలగిన సమాజ్‌వాదీ పార్టీ



**ముంబై:** మహారాష్ట్రలో ప్రతిపక్షమైన మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమికి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) షాక్ ఇచ్చింది. ఆ కూటమి నుంచి వైదొలగాలని నిర్ణయించింది. ఎస్పీ ఎమ్మెల్యే అబూ అజ్మీ శనివారం ఈ విషయాన్ని ప్రకటించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన (యూబీటీ) ఓడిన తర్వాత 'హిందుత్వ ఎజెండా'ను అవలంబించిందని ఆయన ఆరోపించారు. కాగా, సీట్ షేరింగ్ సమయంలో, ఆ తర్వాత ప్రచారంలో కూడా ఎంవీఏలో సమన్వయం లేదని మహారాష్ట్ర ఎస్పీ అధ్యక్షుడైన అబూ అజ్మీ విమర్శించారు. 'అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి తర్వాత, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే అంతర్గత సమావేశంలో హిందుత్వ ఎజెండాను దూకుడుగా కొనసాగించాలని తన నాయకులు, పార్టీ కార్యకర్తలకు చెప్పారు. డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేతకు అనుకూలంగా ఆ పార్టీ సోషల్ మీడియాలో సందేశాన్ని పోస్ట్ చేసింది. దీన్ని మేం సహించబోం. కాబట్టి ఎంవీఏతో కొనసాగకూడదని నిర్ణయించుకున్నాం' అని అన్నారు. మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీలో సమాజ్‌వాదీ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. శనివారం అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎంవీఏ బహిష్కరించింది. అయితే ఎస్పీ ఎమ్మెల్యేలు అబూ అసిమ్ అజ్మీ, రైస్ షేక్ ఈ పిలుపును ధిక్కరించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు.

## రక్షణ శాఖ సహాయ మంత్రికి బెదిరింపు.. 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్

**న్యూఢిల్లీ:** రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ మొబైల్ ఫోన్‌కు బెదిరింపు మెసేజ్ వచ్చింది. ఆగంతకులు రూ.50 లక్షలు డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి సంజయ్ సేథ్ దీని గురించి ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం సాయంత్రం రూ. 50 లక్షల దోపిడీకి సంబంధించిన బెదిరింపు సందేశం వచ్చిందని ఆయన ధృవీకరించారు. ఆ వెంటనే ఢిల్లీ సీనియర్ పోలీస్ అధికారిని కలిసి దీని గురించి చెప్పానన్నారు. డీసీపీ, ఇతర సీనియర్ పోలీస్ అధికారులు ఈ అంశంపై దర్యాప్తు చేస్తున్నారని శనివారం వెల్లడించారు. అలాగే జార?ండ్ డీజీపీ అనురాగ్ గుప్తాతో కూడా స్వయంగా మాట్లాడి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. కాగా, ఇలాంటి బెదిరింపులపై వీలైనంత త్వరగా స్పందించాలని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ తెలిపారు. 'ఈ విషయాన్ని రిపోర్ట్ చేయడం నా బాధ్యత. నేను అలా చేశా. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వం నుంచి ప్రేరణ పొందా. నా పనిపై, ప్రాంతాలను సందర్శించడం, ప్రజలను కలవడంపై దృష్టి పెడుతున్నా. ఎప్పటిలాగే పోలీసులు తమ పనిని సమర్థవంతంగా చేస్తున్నారు' అని అన్నారు.

# మా అడ్డాకు వచ్చి అడ్డగోలుగా మాట్లాడొద్దు

-మొదటిపేజీ తరువాయి

2004 కోట్ల రుణమాఫీ జరిగిందని.. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ పార్టీదేనని చెప్పుకొచ్చారు. 24గంటల కరెంట్ ఇచ్చి 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు. రోజు 18గంటలు పనిచేస్తున్నామని.. అయితే, సోషల్ మీడియాలో అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**6500కోట్లు వడ్డీ..**

16వేల మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో కేసీఆర్ 7లక్షల కోట్ల అప్పు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము నెలకు 6500కోట్లు వడ్డీ కడుతున్నామని అన్నారు. సంక్రాంతి తర్వాత ఖచ్చితంగా రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. సన్నాలే పండించండి.. 500 బోనస్ ఇస్తాం.. చివరి గింజ వరకు కొంటాం అని వ్యాఖ్యానించారు. రేషన్ దుకాణాల్లో, హాస్టల్ విద్యార్థులకు మీరు పండించిన సన్నాలతోనే అన్నం పెడతామని అన్నారు. నల్గొండకు 400కోట్లతో రింగ్ రోడ్డు, 35వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు, 50వేల ఎకరాల్లో కొత్త నగరాన్ని నిర్మిస్తామని వెల్లడించారు.

**మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం..**

మూసీ కాలుష్యాన్ని ప్రక్షాళన చేసి తీరుతామంటే బీ ఆర్ ఎస్ అడ్డుపడుతోందని వివరించారు. మూసీ అడ్డుకునే ఏక లింగాన్ని మూసీలో ముంచండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటల నల్గొండ జిల్లా ప్రజలే మూసీ ప్రక్షాళనకు అడ్డువచ్చే వారిని చూసుకోవాలి అంటూ హాట్ కామెంట్స్ చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామంటూ.. పునరుజ్జీవనం చేసి గోదావరి జలాలు ఇస్తామని అన్నారు. కేసీఆర్ మూసీ ప్రక్షాళన వద్దంటే బీ ఆర్ ఎస్ పార్టీ ఉండదని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.



**ప్రతిపక్ష హోదా పోషించాడా?..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష హోదా పోషించాడా? నలభై ఏళ్ల ప్రజా పాలనలో ఉన్న కేసీఆర్ ప్రతిపక్ష హోదా సీటు ఖాళీగా ఉంచుతారా? మా నాయకులు... మేము ఓడినా ప్రజల్లో ఉన్నామన్నారు. కేసీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలి.. ఎందుకు బయటికి రావడం లేదు? అభివృద్ధి పనులు అడ్డుకునేలా గాలి బ్యాచ్ ను వదిలి ఏం మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు.

**బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

నల్గొండ జిల్లా భూముల్ని తడిపేందుకు కృష్ణమ్మ బిరబిరా తరలివచ్చే తరుణం ఆసన్నమైంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. నార్కట్‌పల్లిలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధమైంది. నల్గొండ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్టని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగా వాట్ల యూనిట్ -2 ను ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడి ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రేవంత్ భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నరు.నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగు నీరందించడమే కాదు.. 107 గ్రామాలకు తాగునీరందించే ఈ ప్రాజెక్టకి.. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తయింది. 2 మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లో 70 శాతం నీటిని నింపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టని ప్రారంభించడంతో పాటు రిజర్వాయర్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా 500 కోట్ల వ్యయంతో కాలువ పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయనున్నట్లు.. ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

నల్గొండ శివారులోని పానగల్‌లో ఉన్న ఉదయసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి.. 0.3 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న బ్రాహ్మణవెల్లెం రిజర్వాయర్‌లో నీటిని నింపుతారు. పానగల్ నుంచి 7 కిలోమీటర్ల ఓపెన్ కాలువ, కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి దగ్గరున్న సొరంగ మార్గం నుంచి నీటిని తరలిస్తారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ నుంచి కుడి, ఎడమ కాలువలు తవ్వి.. నల్గొండ, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో.. లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తారు. సుమారు 7 వందల కోట్ల అంచనా వ్యయంలో.. దాదాపు 484 కోట్లు ప్రాజెక్ట్ నిర్మాణానికి, మిగిలిన మొత్తాన్ని భూసేకరణకు కేటాయించారు.

# గంజాయి, డ్రగ్స్‌పై ఫోకస్ పెట్టాలి

## పోలీసులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

**ఖమ్మం :** విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా పోలీస్‌లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఖమ్మం నగరంలో మామిళ్ళగూడెం, సారథి నగర్ కాలనీలను అనుసంధానం చేసే రైల్వే అండర్ మినీ బ్రిడ్జిని ఇవాళ(శనివారం) మంత్రి తుమ్మల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ....ఖమ్మం నగరంలో ట్రాఫిక్ కష్టాలు లేకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడు అండర్ బ్రిడ్జిని తాను శాంక్షన్ చేశానని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నపుడు శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. ప్రజా పాలన ఏడాదిలో అర్.యుబీ ప్రారంభోత్సవం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మం నగరంలో



విశాలమైన రహదారులు, పార్క్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. 500 ఎకరాలు ఉన్న వెలుగుమట్ల పార్క్‌ను ఖమ్మం నగరానికి పర్యాటక ప్రదేశంగా ల్యాండ్ మార్క్‌గా అభివృద్ధి చేశానని తెలిపారు. ఖమ్మం చరిత్ర తెలిపేలా ఖిల్లాపై రోప్‌వే ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెరుగుతున్న అర్బన్ పాపులేషన్‌కు తగ్గట్టుగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పరిశు భ్రంగా విశాలమైన రహదారులు పచ్చదనంతో ఇతర నగరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. నాలాలు పూడ్చి అక్రమ కట్టడాలు నిర్మించడం వల్లే మున్నేరుకు వరద ముంపు గండం వచ్చిందని చెప్పారు. అడవులను కొట్టడం వల్లే కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. ఖమ్మం విప్లవాల పురిటిగడ్డ అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో నైజాం రజాకార్లను తరిమి కొట్టిన జిల్లా ఖమ్మం జిల్లా అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తనకు మంత్రిగా అవకాశం ఇచ్చిన ఖమ్మం ప్రజలకు తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ తల్లి నూతన నమూనాపై సంచలన వ్యాఖ్యలు చేసిన రూపకర్తలు

**హైదరాబాద్:** తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు వ్యవహారం రాష్ట్ర రాజకీయాలను వేడెక్కిస్తోంది. నూతన విగ్రహ నమూనాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినప్పటి నుంచి వివాదం రాజుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ తల్లి రూపాన్ని బీఆర్ఎస్ శ్రేణులు వ్యతిరేకిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన రూపం అద్భుతంగా ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన తాజా నమూనా ఏమాత్రం బాగోలేదని అంటున్నారు. మరోవైపు ఈనెల 9న సచివాలయంలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు అధికారులు ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం శనివారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కి వెళ్లి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. అయితే తెలంగాణ తల్లి నూతన విగ్రహ నమూనాపై వస్తున్న కామెంట్స్‌పై రూపకర్తలు గంగాధర్,



రమణారెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా వారు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో తెలంగాణ తల్లి రూపకర్తలు గంగాధర్, రమణారెడ్డి మాట్లాడుతూ.. " తెలంగాణ తల్లి చేయి కాంగ్రెస్ చేయి కాదు.. అభయహస్తం. చేతులు ఉన్న వాళ్లంతా కాంగ్రెస్ వాళ్లా?. సైకిల్ తొక్కుతున్న వాళ్లంతా ఒక పార్టీకి సంబంధించిన వాళ్లా?. తెలంగాణలో అనేక ప్రత్యేక పండగలు ఉన్నాయి. బతుకమ్మతోపాటు బోనాలు, సదర్, సమ్మక్క సారక్క లాంటి అనేక పండగలు తెలంగాణకి ప్రత్యేకమే. తెలంగాణ తల్లి సాధారణ మహిళగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. పోరాట స్ఫూర్తి కనిపించేలా విగ్రహాన్ని తయారు చేయాలని ఆయన సూచించారు. దేవతలు గుడిలో ఉండాలి, తల్లి ఇంట్లో ఉండాలి. తెలంగాణ తల్లి విషయంలో కేసీఆర్, రేవంత్ ఆలోచనలు వేర్వురుగా ఉన్నాయి. తెలంగాణ తల్లి రూపం కోసం అనేక స్కెచ్‌లు తయారు చేశాం. ప్రజలు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారనే అర్థం వచ్చేలా విగ్రహాన్ని తయారు చేశాం. తెలంగాణ సమాజమంతా కొత్త తెలంగాణ తల్లి రూపాన్నే ఇష్టపడుతారు" అని చెప్పారు.

# 'ఛలో ఢిల్లీ' ఉద్రిక్తం.. శంభు సరిహద్దులో హైటెన్షన్

**న్యూఢిల్లీ:** కనీస మద్దతు ధరకు (ఎంఎస్‌పీ) చట్టబద్దత కల్పించడంతో పాటు పలు డిమాండ్లు నెరవేర్చాలంటూ పంజాబ్, హర్యానా రాష్ట్రాల రైతులు చేపట్టిన'ఛలో ఢిల్లీ' నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. శంభు సరిహద్దు మార్గం గుండా ఢిల్లీలోకి ప్రవేశించేందుకు వందలాది మంది రైతులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. నగరంలోకి అనుమతించబోమని పోలీసు అధికారులు చెప్పినా అక్కడి నుంచి వెనక్కి వెళ్లేందుకు రైతులు ససేమిరా అన్నారు. ఈ క్రమంలో పోలీసులు, రైతులకు మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పూర్వక వాతావరణం ఏర్పడింది.అడ్డుగా ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటుకొని వెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. దీంతో రైతులను నియంత్రించేందుకు పోలీసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. పెద్ద వయసున్న రైతులు బాష్పవాయువు ప్రభావానికి గురయ్యి ఇబ్బందిపడ్డారు. ఇక రోడ్డుకు అడ్డంగా ముళ్ల తీగను కూడా ఏర్పాటు చేశారు. దీంతో జాతీయ రహదారి 44పై శుక్రవారం ఉద్రిక్తకరమైన వాతావరణం కనిపించింది. కాగా వందకు పైగా మంది రైతులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురి చేతుల్లో జాతీయ పతకాలు ఉన్నాయి. ఈ ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.రైతులు 'ఛలో ఢిల్లీ' మార్చ్ మొదలు పెట్టడానికి కొన్ని నిమిషాల ముందు హర్యానాలోని అంబాలా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో మొబైల్ ఇంటర్నెట్, బల్క్ మెసేజ్‌ల సేవలను పోలీసులు నిలిపివేశారు. డిసెంబర్ 9 ఈ సర్వీసులు ఆపివేస్తున్నట్టు పోలీసులు ప్రకటించారు. మరోవైపు ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడడానికి వీల్లేదంటూ జిల్లా అధికారులు అంతకముందే ఆంక్షలు విధించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు కూడా సెలవు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.



**ఎంఎస్‌పీకి కట్టుబడి ఉన్నాం: కేంద్రం**

రైతులు 'ఛలో ఢిల్లీ' ఆందోళన మొదలుపెట్టడానికి ముందు పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం ముఖ్యమైన ప్రకటన చేసింది. పంటలను కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. రైతులకు ప్రధాని మోదీ ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతామని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. ఇప్పటికే సోయాబీన్, ధాన్యం, జోన్నలు, గోధుమలను ఉత్పత్తి ధర కంటే 50 శాతం ఎక్కువ రేటు చెల్లించి కొనుగోలు చేస్తున్నామని అన్నారు.

## తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం



-మొదటిపేజీ తరువాయి

సాధ్యం అన్నారు నడ్డా. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తోందన్నారు. బీజేపీ ఒంటరిగా 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని గుర్తు చేశారు. బీజేపీతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలవలేదన్నారు. ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందని నడ్డా ఎద్దేవా చేశారు. ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలం అని అన్నారు. అబద్ధపు హామీలతో కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

సీఎం రేవంత్‌పై షాకింగ్ కామెంట్స్..

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌పై జేపీ నడ్డా సంచలన కామెంట్స్ చేశారు. 'రేవంత్ గుర్తుపెట్టుకో.. కాంగ్రెస్ ఒక పరాన్నజీవి' అని వ్యాఖ్యానించారు. హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఏడాదిగా ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తూనే ఉందని విమర్శించారాయన. ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న ఏడాదికి రూ. 12 వేలు ఏమయ్యాయని జేపీ నడ్డా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. మాయలఫకీర్‌లా డ్రామాలాడుతున్నారంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రైతు భరోసా, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారని.. అవి ఎటుపోయాయని ప్రశ్నించారు కేంద్ర మంత్రి. విద్యా భరోసా ఏది.. మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారు అది ఏది.. కళ్యాణలక్ష్మి ద్వారా రూ. లక్ష, తులం బంగారం అన్నారు.. అది ఎక్కడికి పోయింది.. అని కాంగ్రెస్ సర్కార్‌ను జేపీ నడ్డా నిలదీశారు.

## అధికారం మాత్రమే పోయింది

**హైదరాబాద్ :** ఈ ఏడాది పాలనలోనే తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మనసు విరిగిందని, మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



ఆధ్వర్యంలో రూపొందించిన నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఇవాళ నా వద్దకు ఓ సర్వే ప్రతినిధి వచ్చి.. ఈ ఏడాది పాలన గురించి విశ్లేషణాత్మకంగా చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో చెప్పారు. ఆయన చెప్పిన మాట ఏంటంటే.. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేండ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగింది. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో దీన్ని తప్పకుండా కొనసాగించండి.. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారని కేటీఆర్ తెలిపారు.

గాంధీ భవన్ బోసిపోతోంది తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది. లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా ఫిర్యాదులు చేశాం. ఇక మా బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు అడిగారు. ఆశా వర్కర్లు మా గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతున్నారు. ఈ ఒక్కరోజే అందరూ తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారని కేటీఆర్ తెలిపారు.

సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు. గుండెకు తట్టే విధంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం. ప్రజల తరపున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తాం. మనకు అధికారం మాత్రమే పోయింది.. పోరాట యావ, చేవ పోలేదు. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు.. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మరో 15 ఏళ్లు కాంగ్రెస్సే



-మొదటిపేజీ తరువాయి

అధికారంలో ఉంటుందని నమ్ముతున్నామని మనసులోని మాట బయటపెట్టారు.విప్‌లు, ఎమ్మెల్సీలు, నామినేట్ పోస్ట్ విషయంలో సామాజిక న్యాయాన్ని పాటించామని తెలిపారు. ఉద్యమం నుంచి ఉద్భవించిన తెలంగాణకి ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వివరించారు. బతుకమ్మను తొలగించామని, దాన్ని వాళ్ళ పేటెంట్‌గా బీఆర్ఎస్ సీన్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు.వెలమ సామాజిక వర్గంపై షాద్ నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చూస్తున్నామని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులం గురించి మతం గురించి వేరొక వ్యక్తి గురించి మాట్లాడటం ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నారు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించి షాద్‌నగర్ ఎమ్మెల్యేను వివరణ ఇవ్వమని కోరామని, ఇవాళ లేదా రేపు గానీ సమాధానం ఇస్తారన్నారు.మంత్రి కొండా సురేఖ గతంలో నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు వివరణ ఇచ్చారని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు అన్ని హామీలు పూర్తి చేశామని, త్వరలో మరికొన్ని హామీలు త్వరలోనే నెరవేర్చబోతున్నా మన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశామన్నారు. ఏడాది పాలన హ్యాపీగా ఉందన్నారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

# నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ గండీడ్:** మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, సమగ్ర శిశు సీఎం ఓ బాలు యాదవ్ బైకానితో పాటు గండీడ్, మహమ్మదాబాద్ మండలాల్లోని వెన్నచేడ్ బాలికల వసతి గృహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాబాద్ కస్తూరిబా గాంధీ విద్యాలయమును ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. గుడ్లు, అరటి పండ్లు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా...? లేదా అని పరిశీలించారు. ఆయా పాఠశా లల్లో వంటగదిని సామాన్లను భద్రపరచు గదిని, అమలుపరుస్తున్న పారిశుద్ధ్య పనులను గమనించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. విద్యార్థులకు 10/10 గ్రేడ్ సాధించడానికి 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కావడానికి పలు సూచనలు సలహాలు, విద్యార్థులకు సూచించారు. వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ బదావాత్ సంతోష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఉన్న సంక్షేమ వసతి గృహాలు మరియు అన్ని రెసిడెన్షియల్ హాస్టల్ లను జిల్లా కలెక్టర్ బధావాత్ సంతోష్ స్థానిక తహసీల్దార్ ఇబ్రహీం తో కలిసి హాస్టల్ వంట గది నీ పరిశీలించడం జరిగింది. వంట గది నీ ప్రతి రోజూ శుభ్రం చేసి కూరగాయలు ఆకుకూరలు నీటుగా కడుకోవాలి అన్నారు. అనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో, అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఇమ్రాన్ బాబాకి కి సన్మానం



**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** కల్వకుర్తి తాలూకా యువజన కాంగ్రెస్ వైస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మొహ్మద్ ఇమ్రాన్ బాబా కి, ఏఎంసీ డైరెక్టర్ నరేష్ నాయక్, మరియు కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ సన్మానం చేస్తూ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, యువజన కాంగ్రెస్ నాయకులు కందికంటి రాజేందర్, ఎన్ ఎమ్ ఆర్ యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఖీ, ఉపేందర్, మురళి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారత జాగృతి జిల్లా స్థాయి సమావేశానికి బయలుదేరిన నాయకులు



### జిల్లా నాయకుడు దారమోని గాణేష్

హైదరాబాదులోని భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత నివాసంలో జరిగిన జిల్లా స్థాయి భారత జాగృతి ముఖ్య నాయకుల సమావేశానికి బయలు దేరిన నాగర్ కర్నూల్ జిల్లా నాయకుడు దారమోని గణేష్ ఆధ్వర్యంలో కవితక్క వద్దకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సమావేశంలో భవిష్యత్తులో జాగృతి తరపున చేయబోయే కార్యక్రమాలను గురించి, భవిష్యత్తు ప్రణాళికలను గురించిబి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత పలు సూచనలను చేయడం జరిగింది.

## భారత జాగృతి సమావేశానికి జిల్లా బృందం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాదులోని భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసంలో జరిగిన జిల్లా స్థాయి భారత జాగృతి ముఖ్య నాయకుల సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా నుండి దారమోని గణేష్ ఆధ్వర్యంలో కవిత వద్దకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సమావే శంలో భవిష్యత్తులో జాగృతి తరపున చేయబోయే కార్యక్ర మాలను గురించి, భవిష్యత్తు ప్రణాళికలను గురించి ఎమ్మెల్సీ కవిత పలు సూచనలను చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో,నాగర్ కర్నూల్ భారత జాగృతి బృందం దారమోని గణేష్, చిలుక మంజుల , తాండ్ర సుశీల ,అల్లుడు కృష్ణ ,ప్రియాంక,చెక్కరి పర్వతాలుగౌడ్ ,కృష్ణ ,రవి,జగపతి, శేఖర్ గౌడ్ , ఆంజనేయులు,నరసింహా ,శ్రీశైలం,యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ కమిషనర్లను ఏర్పాటు చేయాలి

### ఏడాదైనా వివిధ శాఖలను పూర్తి చేయకపోవడం విడ్డూరం?

### సమాన పరిపాలనలో జరగాలంటే అన్ని శాఖలు బాధ్యులు ఉండాలి

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

**అగ్ని ధార న్యూస్ హైదరాబాద్ జిల్లా :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రగతి ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రగతి మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్,ఎర్రబెల్లి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్న అక్షర గ్రామర్ స్కూల్




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబాద్ మండలం లో నంచర్ల గేట్ అక్షర గ్రామర్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు కార్యక్రమంలో కలెక్టర్ గా కిరణ్ కుమార్, డీఈఓ గా శివ హర్షిత, ఎంఈఓ గా వివేక్ కుమార్, కరస్పాండెంట్ గా వివేక్ వర్దన్, ప్రిన్సిపాల్ గా కార్తీక్, వైస్ ప్రిన్సిపాల్ గా పరమేష్,మిగతా ఉపాధ్యాయులు విధులు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రహ్లాద్ రెడ్డి ,మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో స్టేజ్ ఫీవర్ తొలగిపోయి నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ అలవాడతాయని అలాగే విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కొనియాడారుప్రిన్సిపాల్ పాలమూరు రాజేందర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు ప్రవళిక ,సువర్ణ ,నాగమణి , కృష్ణమ్మ , సువర్ణ ,కల్పన,

## రాయి కోడ్ మండల తపస్ అధ్యక్షునిగా యాదయ్య



**అగ్నిధారన్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా తపస్ రాయి కోడ్ మండల అధ్యక్షులు గా యాదయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగితం ప్రధాన కార్యదర్శి గా రమేష్ నాయక్ ప్రాథమికోన్నత పాఠశాల కోడూర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తపస్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించడమైనది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమం లోన్యాల్ కల్ మండల అధ్యక్షులు కృష్ణ , ఝరాసంగం మండల అధ్యక్షులు కృష్ణ , మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారునికి పరామర్శ



### ఎంఎల్ఏ మాణిక్ రావు.

**అగ్నిధారన్యూస్ సంగారెడ్డి జిల్లా** జహీరాబాద్ పట్టణం లోనీ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు తులసీదాస్ గుప్త ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు కోలుకొని ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకొని ఉద్యమకారుడు సీనియర్ నాయకులు తులసి దాస్ ని పార్టీ నేతలతో కలిసి పరామర్శించిన జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నీల వెంకటేశం , పాక్స్ చైర్మన్ మచ్చేందర్ , సీనియర్ నాయకులు ఉద్యమకారులు నామా రవికిరణ్ ,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ ,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా , యువ నాయకులు చిన్న రెడ్డి,రాథోడ్ భీమ్ రావ్ నాయక్ ,నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి



### ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలన మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా, మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే గా ప్రమాణస్వీకారం చేసి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శనివారం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని స%శీ%దర్శించి వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ,కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో వుండాలని,వెంకటేశ్వర స్వామి దీవెనలు ఎల్లపుడు ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో, ఎమ్మెల్యే సోదరుడు వెంకట్ రెడ్డి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## విందుకు రావాలని చీర బొట్టుతో ఆహ్వానం

### ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ - డాక్టర్ భావన వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల డిసెంబర్ ఆదివారం 8వ తేదీన ఉదయం 11 గంటలకి తలకొండపల్లి చౌరస్తాలో రిసెప్షన్ ని ఏర్పాటు చేయడం జరిగిందిఈ రిసెప్షన్ కోసం పడమటి తండ,సంగాయిపల్లి, గద్దగుండ తండ,మహిళలకు ఉప్పల వెంకటేష్ అదేశాల మేరకు తండ నాయకులు చీరను,బొట్టును పెట్టీ మహిళలకు అందజేసి రిసెప్షన్ కు ఆహ్వానించడం జరిగిందిఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరక్టర్ పాండునాయక్,రతన్ నాయక్, పూల్య నాయక్, డాక్య నాయక్,మాజీ వార్డ్ సబ్యులు శంకర్ నాయక్, తావూర్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి పట్టణంలో ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి పాలకావడి మహోత్సవం





**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణంలో శనివారం సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకుని అమరవాది నరేందర్ గురు స్వామిఆనంద్ గురు స్వామిమల అధ్యక్షతన శబరీష ఏ ఎన్ శిష్యబృందం ఆధ్వర్యంలో రామాలయం నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు పాలకావడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పాలకావడి మహోత్సవం అనంతరం సుబ్రహ్మణ్య స్వామికి పాలాభిషేకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, మహిళలు, అయ్యప్ప భక్తులు,పట్టణ వాసులు అధిక సంఖ్యలో మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపను పొందారని గురు స్వాములు తెలిపారు.

## గని ఉద్యోగులు గైరాజర్ కావొద్దు



### భూగర్భ గనులలో హాజరు శాతాన్ని పెంచాలి,
### సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలి...
### మందమర్రి జి.ఎం

**అగ్నిధార న్యూస్. మందమర్రి డిసెంబర్ 7. :** భూగర్భగనులలో హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పాటుపడాలి. గతంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవు.మందమర్రి ఏరియా స్థానిక సీ ఈ అర్ క్లబ్ లో ..మందమర్రి ఏరియాలోని శాంతి ఖని కే కే-5,ఆర్కే ఓ సి, కే కే ఓ సి,గనులలో, వివిధ డిపార్టుమెంటు లలో ..కనీసం 100 మస్టర్లు చేయని, గైర్హాజరు ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్, ఏరియ జి.ఎం జి.దేవేందర్ ఆధ్వర్యంలో... నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని, మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో.. ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని,కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని,సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,ఇప్పటి నుండి అయినా.. ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు.ఈరోజు కౌన్సిలింగ్ కు 102 మందికి గాను,55 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి మందమర్రి, బ్రాంచ్ సెక్రటరి సలేంద్ర సత్యనారయణ,సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్,ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఎండి అబ్దుల్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,సివిల్ ఎస్.ఇ జయప్రకాష్,ఏరియా హాస్పిటల్ డాక్టర్ జయవాని,డి.వై.పి.ఎం విశ్రాంత్,గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన నాయకులు....



### కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

**అగ్నిధార న్యూస్, మేడిపల్లి మండలం, డిసెంబర్ 7:** ఉమ్మడి మేడిపల్లి మండలానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులమేనని, తిరిగి స్వంత గూటికి చేరడం ఆనందంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సందర్భంగా వారికి సాగర స్వాగతం పలుకుతున్నానని పేర్కొన్నారు.కొత్త పాత కలయిక లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మార్గం నరసారెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ రెడ్డి, మేడిపల్లి ఏఎంసి చైర్మన్ వినోద్ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** శనివారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సోషల్ మీడియా వారియర్ కర్ణాకర్ నాయుడు ఇటీవల ఆరోగ్యం బాగోలేక మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారికి పార్టీ తరఫున వారి కుటుంబ సభ్యులను అన్ని విదాలుగా ఆదుకుంటామని తెలిపారు వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు వనం రాములు మునిసిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి రఘుపతి రెడ్డి బి ఆర్ ఎస్ ముఖ్యనాయకులు పెద్దింటి వెంకటేష్ రాజశేఖర్ సాయినాథ్ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ మధు మొగులయ్య గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు బీచుపల్లి మద్దిలేటి అంజి రవి గుణసాగర్ భాస్కర్ అంజి శ్రీనివాసులు మన్యం కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సామాజ సేవకు డాక్టరేట్






**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:** శనివారం తమిళనాడు ఊటీలో యూనిటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ ఆఫ్ కౌన్సిల్ బచ్చు రామ్ కు డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. బచ్చు రాము ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ, సామాజికవేత్తగా, పేరు తెచ్చుకుని మంచి గుర్తింపు ఉందని,శనివారం రోజు వనపర్తి బచ్చు రాము కి ఆల్ ఇండియా అసోసియేషన్ డాక్టరేట్ అవార్డు 19 రాష్ట్రాల్లో కలిపి ఊటీలోఇవ్వడం వలన వనపర్తి పట్టణవాసులు మిత్రులు డాక్టరేట్ పట్టారావడంతో ఎంతో ఆనందం వ్యక్తంచేశారు. వనపర్తిని పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని దాదాపు ప్రతి అమావాస్యకు నాలుగైదు సార్లు ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు చేయడం, 2016లో రాష్ట్ర అధ్యక్షుడు బిజెపి కిషన్ రెడ్డి చేతుల మీదుగా వనపర్తి మున్సిపల్ కార్మికులకు ఉచితంగా బట్టలు ఇవ్వడం దాదాపు 250 మందికి మున్సిపల్ కార్మికు లకుసిబ్బందికిదాదాపు 30 నుండి 50 మందికి హోం గార్డ్స్ కు హెల్మెట్లు ఇవ్వడం,కరోనా సమయంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది,తొమ్మిది రోజులు కరోనా సమయంలో ఉచితంగా పోలీసు సిబ్బందికి మున్సిపల్ కార్మికులకు ఇతర రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన పేద ప్రజలకు భోజనాలు కానీ టిఫిన్ కానీ పెట్టడం, ఒంటి కార్యక్రమాలను ఆయన నిర్వహించేవారు అని పలువురు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిజెపి పార్టీలో ప్రచార కార్యదర్శి నుండి వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులుగా 2023 ఎన్నిక అయినా అప్పటినుంచి నిరంతరం ప్రజల కొరకు పోరాటం సాగిస్తున్నార్ని ఇప్పటివరకు ఆర్టీసీ బస్టాండులో మహిళలకు సులబ్ కాంప్లెక్స్ కట్టడానికి వనపర్తి డిఎం కి మహబూబానగర్ డిఎం కి హైదరాబాద్ ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ కి వనపర్తి సమస్యలపై నివేదికను అందించి ఆ సమస్యల పరిష్కార మార్గాలకు బచ్చురాం కారకుడని ఆయన మిత్ర బృందం తెలిపారు.

## అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, డిసెంబర్- 07:** మూడు రోజుల పాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడ వాహనాల కోరత ఉండవద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమస్యలు ఉంటే నేరుగా తెలపండి





### కమీషనరేట్ ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్ ని తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ అడ్మిన్
### క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారు
### ఏమైనా సమస్యలుంటే నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావచ్చు
### : అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు

**అగ్నిధార న్యూస్, (రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఆదేశాల మేరకు శనివారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు రామగుండం పోలీస్ కమీషనరేట్ అర్మ్డ్ హెడ్ క్వార్టర్స్ లో వార్షిక తనిఖీ లలో భాగంగా సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు కి ముఖ్య అతిథి గా హాజరై గౌరవ వదనం స్వీకరించి తరువాత ఆర్మ్ డ్ రిజర్వ్/సాయుధ దళాల సిబ్బంది టర్న్ అవుట్ పరిశీలించి కొంతమంది సిబ్బంది కి రివార్డ్ ప్రకటించడం జరిగింది. అనంతరం సెర్మోనల్ డ్రిల్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్ పరిశీలించారు. తరువాత సిబ్బంది తో మాట్లాడి సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సిబ్బంది చెప్పిన సమస్యలను మరియు పోలీస్ వెల్ఫేర్ లను కూడా త్వరలో పరిష్కారించడం జరుగుతుంది అని తెలిపారు. ఏఆర్ సిబ్బంది ఒక్క ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ సిబ్బంది కి సహాయం గా విధులు చేస్తున్నారన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తూ ఆ రంగాలకు మంచి పేరు తెస్తున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమానంగా పని చేస్తున్నారన్నారు. ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానం లో ఉంటారన్నారు. అనంతరం ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ ఆఫీస్, రికార్డ్స్, బెల్లఫ్ ఆర్మ్స్, బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది డ్యూటీ ల గురించి అడగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి ప్రతాప్ , ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ఆర్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ప్రయాణికుల పట్ల ఆప్యాయతతో వ్యవహరించాలి

### నూతన ఆటో యూనియన్ కార్యవర్గాన్ని సన్మానించిన సింగిరెడ్డి
### శుభాకాంక్షలు తెలిపిన రావుల

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**భారత రాష్ట్ర సమితి కార్మిక సంఘం(బి.ఆర్.ఎస్.కె. వి)ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా తాతరాములు, ప్రధాన కార్యదర్శిగా జంగిడి.వెంకటయ్య ఎన్నికైనందుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల ఆప్యాయతతో వ్యవహరించాలి అని ప్రయాణికులను దేవుళ్ళుగా భావించాలి అని అన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని వారికిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు కె.సి.ఆర్ హయాములో కార్మిక సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు అని అనేక చోట్ల కార్మిక భవనాలు నిర్మించామని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నూతన కార్యవర్గాన్నికి అభినం దనలు తెలిపిన రావుల నూతన ంగా ఎన్నికైన ఆటో యూనియన్ కార్యవర్గాన్ని ఫోన్ ద్వారా రావుల చంద్రశేఖరరెడ్డి అభినం దించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్య క్షులు పి.రమేష్ గౌడ్, నందిమల్లఅశోక్ ఉంగ్లమ్.



తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,జాత్రీ నాయక్, నీలస్వామి ,గౌడనాయక్,చిట్యాల.రాము,జె.శ్రీనివాసులు,యాదయ్య,రాముల ు, శ్రీను,మన్నెం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దాం

## ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ఆదర్శ్ సురభి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** 2025 మార్చి, 24 నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలడనికి భారత ఆరోగ్య శాఖ చేపట్టిన 100 రోజుల కార్యక్రమం శనివారం ఐ .డి ఒ.సి. సమావేశ మందిరంలో శాసన సభ్యులు తూడి మేగా రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి తో కలిసి లాంఛనంగా ప్రారంభిస్తూ జిల్లాలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు.అంబులెన్స్ తో పాటు మొబైల్ ఎక్సరే మిషన్, తెమడ పరీక్షలు చేసే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని 700 పైచిలుకు జిల్లాలు ఉండగా అందులో కేంద్ర ఆరోగ్య శాఖ 200 జిల్లాలను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాలుగా గుర్తించిందని, అందులో వనపర్తి జిల్లాలో పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్య శాఖ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు.

నిక్షయ్ కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి, 24 నాటికి దేశంలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడనికి వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని , ఈ కార్యక్రమం డిసెంబర్ 7 నుండి ప్రారంభం అయినట్లు తెలిపారు. ఆశా వర్కర్లు , ఏ.ఎన్.యం లు మనసు పెట్టి పనిచేస్తే జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చవచ్చు అన్నారు. శనివారం నుండి జిల్లాలో ఉన్న ప్రతి ఒక క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. ఆశా, ఏ ఎన్.యం లు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా 2 వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు రావడం, జ్వరం, నీరసం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగ త్రాగే వారిని, తరచూ మద్యపానం చేసేవారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ వైద్య పరీక్షల కొరకు జిల్లాలో ఒక మొబైల్ ఎక్సరే మిషన్ కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే మరో కొత్త ఎక్సరే మిషన్ రాబోతున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే వైద్యం ప్రారంభించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది మనుసు పెట్టి కృషి చేయాలని తెలియజేశారు. శాసన సభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో జిల్లా వైద్య సిబ్బంది చాలా బాగా పనిచేశారని, అదే స్పూర్తి తో మనుసు పెట్టి జిల్లాలో క్షయ వ్యాధి పూర్తిగా లేకుండా చేయాలని సూచించారు. వైద్య సిబ్బందికి అవసరమైన నిధులు, సహాయ సహకారాలు చేసే బాధ్యత తాను తీసుకుంటాననీ జిల్లా ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచే బాధ్యతను వైద్య సిబ్బంది తీసుకోవాలని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వెంటనే వైద్యం ప్రారంభించాలని వారు త్వరగా బాగు కావడానికి పౌష్టికాహారం అవసరం ఉంటుందని అందుకు ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం ద్వారా 1000 రూపాయలు ఇస్తుందని, తనవంతుగా ఒక్కొక్కరికి నెలకు 3 కి బియ్యం, 30 గుడ్లు, ఒక కిలో మంచి నూనె, ఒక కిలో పప్పు (6)నెలల పాటు అందిస్తానని హామి ఇచ్చారు. జిల్లా కు మెడికల్ స్టోర్ సైతం వచ్చిందని, రూ. 20 లక్షల వ్యయంతో మరో మొబైల్ ఎక్సరే మిషన్ రాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ , క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కౌన్సిలర్ నక్క రాములు, సూపర్వైజర్లు, ఏ . ఎన్.యం లు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

మొదటి సారి పట్టుపడితే వేయి రూపాయల జరిమానా.

రెండవసారి వాహనం సీజ్.

కేజ్ వీల్స్ వినియోగం వల్ల రోడ్లకు నష్టం.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, డిసెంబర్ -07:** పెద్దపల్లి జిల్లాలో ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి నాట్లు వేసే సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్ వాహనాలను రోడ్ల పై కేజ్ వీల్స్ తో నడుపడం వల్ల రోడ్లు నష్టానికి గురవుతున్నాయని , రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ నడపడం మొదటిసారి గమనిస్తే 1000 రూపాయల జరిమానా, రెండవసారి గమనిస్తే వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ రోడ్ల పై నడుపవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# క్షయ వ్యాధి పై అవగాహన కల్పించాలి





## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, డిసెంబర్ -07:**క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.

శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని ప్రారంభించి, నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ.....

క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు . తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహము (హైరిస్క్ గలవారు) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చైర్మన్, కన్వీనర్ శ్రీ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుదు శ్రీ వెంకటేశ్వరరావు ఎక్స్ క్యూటివ్ మెంబర్, శ్రీ డి.వి.ఎస్ మూర్తి మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ (6) నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు.డబ్లు. హెచ్. ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని మరియు నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. లు డా. రవిసింగ్, డా. బి. శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశాలు కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కమాన్ పూర్ లో ఆటోల బంద్ విజయవంతం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఆటో డ్రైవర్లు తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని చేపట్టిన బంధు కమాన్ పూర్ మండలంలో విజయవంతమైంది. మండలంలోని అన్ని గ్రామాలకు ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ .. ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటో డ్రైవర్ల జీవన ప్రయాణంపై తీవ్ర ప్రభావాన్ని చూపిందన్నారు. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ల కుటుంబాలు పోషణ భారమై ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల ఆటో యూనియన్ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు

# నూతన యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించాలి.

## ఇ అండ్ ఎం ఆపరేషన్స్ డైరెక్టర్:డి.సత్యనారాయణ





**అగ్నిధార(రామగిరి మండలం)** : ఎద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని డైరెక్టర్ ఇ అండ్ ఎం మరియు ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు అన్నారు.అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆవరణలో 11 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన విశ్రాంతి గదిని, అలాగే నూతనంగా సుమారు 22 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన జిసిఎల్ 215 కు చెందిన రెండు ఎఫ్ బి ఎల్ (డీజిల్)యంత్రాలను డైరెక్టర్ ఇ అండ్ ఎం మరియు ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అన్నారు.సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి వెనుకాడదని ఈ విశ్రాంతి గదిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని,బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని,భద్రత తో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత,రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి,గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ కె.రాజుకుమార్,డిప్యూటి జనరల్ సెక్రటరీ వై.వి.రావు,ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ సెక్రెటరీ సత్రం సమ్మయ్య,ఏరియా ఇంజినీర్ యాదయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు,మేనేజర్ కోరెం జనార్ధన్,ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, సివిల్ డిజియం బి.రాజేంద్రకుమార్, అధికారులు వేణు కుమార్,రవిచంద్ర, గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల ఫిట్ కార్యదర్శులు కె.శ్రీనివాస్, మండల కొమురయ్య, పాల్గొన్నారు.

# అర్జీ త్రీ ఏ.పి.ఎ ఏరియాలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు.





**గ్నిధార(రామగిరి మండలం)** : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకల్లో భాగంగా గోదావరిఖని మనో చైతన్య సంస్థ,పరిసర గ్రామాలు,పాఠశాలల నుండి హాజరైన దివ్యాంగులకు మ్యూజికల్ చైర్,బాల్ ఇన్ ద బాస్కెట్,త్రో బాల్ మొదలగు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో దివ్యాంగులు పాటలు పాడుతూ,నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు.ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఇ అండ్ ఎం మరియు ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భగవంతుడు సృష్టించిన ప్రపంచంలో అందరు సమానమని, దివ్యాంగులను చిన్న చూపు చూడకూడదని అన్నారు.వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.అలాగే వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులందరికి కూడా జ్ఞాపికలను అందజేశారు.ఆ తరువాత ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమం లో భాగంగా దివ్యాంగులందరికి భోజన వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు,కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి, రామగుండం అర్జీ త్రీ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి,గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.టి.రావు, బి.శ్రీనివాస్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,గౌరవ కార్యదర్శి వడ్లకొండ సునీల్ ప్రసాద్,మనో చైతన్య సంస్థ ఇంచార్జ్ కృష్ణ కుమార్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ%శీ



% కార్యక్రమంలో పాల్గొన్న మానాలి ఠాకూర్.

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని**

గోదావరిఖని జీఎం కాలనీ లోని వల్లిసామెత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు మక్కన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ హాజరుఅయి స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం రామగుండం లోని సబ్బండ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని , రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ఆ వల్లిసామెత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వేడుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా రోదనకి ఏడాది

**100 రోజుల గ్యారంటీ నుంచి 365 రోజుల గారడి**
**ప్రశ్నిస్తే కేసులు - నిలదీస్తే అరెస్టులు**
**కేసులు మాకు - కాసులు మిక**
**బీఆర్ఎస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా నాయకులు మజర్**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :



గత 10 ఏండ్లు అద్భుతంగా అభివృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్రం ఏడాదిలోనే వెనక్కి నెట్టేయబడింది. తెలంగాణ రాష్ట్రం మోస పోయి చీకటి రాజ్యం చేతిలోకి వెళ్లి నేటికి ఏడాది పూర్తయిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు. ఇచ్చిన హామీలు అయితే దేవుడెరుగు అని కనీసం పాత పథకాలు కూడా అందించలేని అసమర్థ ముఖ్యమంత్రి ఉండడం బాధాకరమని అన్నారు. కేసీఆర్ చెప్పిన విధంగానే రైతుబంధుకు రాంరాం దళితబందుకు జైభీం తులం బంగారం తావు లేదు కేసీఆర్ కిట్ కానస్తలేదు కరెంట్ కాట కలిసింది బిసి బంధు బందయింది మైనార్టీ బంధు మరచిందు ఉచిత కరెంట్ ఉదహరణ కోసమే ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ దగ్గరే ఉండిపోయింది.4000 పెన్షన్ నో ఇంప్లిమెంట్ ఇలా 420 హామీలు అన్ని రేవంత్ రెడ్డి మాటలకే పరిమితమయ్యాయి. 100 రోజుల్లో అమలవుతుంది ప్రతీ గ్యారంటీ అని పేపర్ ప్రకటనలకే తప్ప అమలు కాలేదు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేసి ప్రజా వ్యవస్థను ఖుని చేస్తున్నారు అన్నారు.

## తెలంగాణ పోలీసులంటే ఫైర్

**నేషనల్ హైవేపై యాక్షన్ మూవీ రేంజ్‌లో ఛేజింగ్!**

**నల్గొండ :** ఓ దొంగ అంబులెన్స్‌ను చోరీ చేశాడు. అతన్ని పట్టుకోవడానికి పోలీసులు యాక్షన్ మూవీ రేంజ్‌లో ఛేజింగ్ చేశారు. దాదాపు గంటన్నర బీభత్సం సృష్టించిన ఆ దొంగ.. ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. ఈ క్రమంలో ఓ పోలీస్ అధికారికి గాయాలు అయ్యాయి. ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు.హైదరాబాద్‌లో అంబులెన్స్ చోరీ చేసిన దొంగ హల్‌చల్ చేశాడు. అంబులెన్స్ చోరీ చేసిన వ్యక్తిని పోలీసులు సూర్యాపేట వరకు వెంబడించి పట్టుకున్నారు. హైదరాబాద్– విజయవాడ హైవేపై సినిమా తరహాలో పోలీసులు ఛేజింగ్ చేశారు. హయత్‌నగర్‌లో 108 వాహనాన్ని చోరీ చేసి దొంగ పారిపోతుండగా.. వెంటనే అప్రమత్తమైన పోలీసులు దొంగను అతికష్టం మీద అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.హయత్ నగర్ నుంచి సూర్యాపేట దాకా పోలీసులను దొంగ ముప్పు తిప్పలు పెట్టాడు. అంబులెన్స్ సైరన్‌తో రయ్ రయ్ మంటూ అతి వేగంతో దూసుకెళ్లాడు. అయితే.. ఆ దొంగను పట్టుకునే క్రమంలో పోలీస్ అధికారికి తీవ్ర గాయాలయ్యాయి. చిట్యాల వద్ద పట్టుకునే క్రమంలో ఏఎస్సై జాన్ రెడ్డిని దొంగ అంబులెన్స్‌తో ఢీకొట్టి పారిపోయాడు. జాన్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉంది. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్ గేట్ వద్ద గేట్‌ను ఢీకొట్టి దొంగ పారిపోయాడు. దీంతో సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుకు అడ్డంగా లారీలు పెట్టి దొంగను పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడ్డ నిందితుడు గతంలో పలు చోరీలు చేసినట్టు పోలీసులు గుర్తించారు. అతనికి కఠిన శిక్ష పడేలా చేస్తామని పోలీసులు చెబుతున్నారు. అటు ఏఎస్సై జాన్ రెడ్డి ధైర్యాన్ని పోలీస్ ఉన్నతాధికారులు మెచ్చుకున్నారుఖమ్మం జిల్లాకు చెందిన అతను.. హయత్ నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. మళ్లీ ఖమ్మం వెళ్లడానికి ఏకంగా అంబులెన్స్‌నే ఎత్తుకెళ్లాడు. వెంటనే అప్రముత్తమైన అంబులెన్స్ సిబ్బంది.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఆ అంబులెన్స్‌ను పట్టుకునేందుకు ఛేజ్ చేయాల్సి వచ్చింది. హైదరాబాద్– విజయవాడ హైవేపై ఉన్న టోల్ గేట్ల వద్ద పట్టుకోవాలనుకున్నారు. కానీ సాధ్యపడలేదు.చివరికి కేతేపల్లి మూసీ బ్రిడ్జిపై పోలీసులు లారీలను అడ్డుగా పెట్టి పట్టుకునేందుకు ప్రయత్నించారు. అతను పోలీసుల నుంచి తప్పించుకునేందుకు మూసీ బ్రిడ్జి వద్ద ఉన్న కల్వర్టును ఢీ కొట్టి ప్రమాదానికి గురైయ్యాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. గాయాలపైలన అతన్ని ఆసుపత్రికి తరలించారు. అయితే.. అతనికి మతిస్థిమితం లేదని తెలుస్తోంది. అందుకే పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్టు సమాచారం.

## తెలంగాణలో భూ ప్రకంపనలు

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈనెల 4వ తేదీన తెలంగాణలోని ములుగుతో పాటుహైదరాబాద్, తదితర జిల్లాల్లోని భూకంపం సంభవించింది. ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 5.3గా నమోదైందని గుర్తించారు అధికారులు.

# ఏపీలో సినిమా హాల్ సీజ్



**విజయవాడ :** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన పుష్ప–2 డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన సంగతి తెలిసిందే. భారీ సంఖ్యలో అభిమానులు సినిమాను చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. ఇంకా వీకెండ్ కావడంతో అల్లు అర్జున్ అభిమానులతో కోలాహలం నెలకొంది. అయితే ఏపీలో పుష్ప థియోటర్లో బిగ్ షాక్ తగిలింది. కొన్ని థియోటర్లను సీజ్ చేశారు. నిబంధనలు అతిక్రమించి లైసెన్స్ రెన్యూవల్ చేసుకోకుండా, సేఫ్టీ మెజర్మెంట్స్ పాటించకుండా ఒక్కసారిగా కలెక్షన్స్, డబ్బులు వస్తాయని ఆశతో పుష్ప సినిమాను థియేటర్లలో విడుదల చేసిన నేపథ్యంలో లక్ష్మి, మహాలక్ష్మి థియేటర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు.అయితే ఈ రెండు థియేటర్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడుకి చెందినవైనప్పటికి రెవెన్యూ అధికారులు, పోలీసులు తనిఖీలు నిర్వహించి థియేటర్లను సీజ్ చేశారు. భారీ కలెక్షన్స్ వస్తున్న నేపథ్యంలో ఈ విధంగా థియోటర్లు సీజ్ చేయడం వల్ల సినిమాకి, కలెక్షన్స్‌కి గట్టి దెబ్బపడుతోందని అల్లు అర్జున్ ఫాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా సరే తాళాలు తీయాలి, సినిమా ప్రదర్శించాలని అల్లు అభిమానులు థియేటర్ దగ్గర గొడవకు దిగారు. నిర్బంధనలు అమలు చేయకపోతే తమ పార్టీకి సంబంధించిన వారు, ఎవరైనా సరే కఠినంగా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే..ఇదిలా ఉంటే.. పుష్ప పార్ట్ 2 రిలీజ్ కు ముందు నుంచే..అల్లుఅర్జున్ కి ఊహించని ఎదురు దెబ్బ తగులుతున్నాయి. టికెట్ల ధర పెంపుపై హైకోర్టులో పిటిషన్. ఈ సందర్భంగా మరో నాలుగు ప్రశ్నలు. బెనిఫిట్ షో డబ్బులు ఎక్కడికెళ్తాయి? ఇక డిసెంబర్ 5– 23 వరకూ ఇన్ని రోజుల పాటు.. ధరల పెంచడం ఎలా సాధ్యం? వందల కోట్ల రూపాయల ఖర్చు పెట్టామంటున్నారు కదా? ఆ మొత్తానికి లెక్కలేవి? ఇన్నేసి సబ్సిడీలు పొందుతున్న ఈ సినిమా తెలంగాణలో 20 శాతం మేర షూటింగ్ జరుపుకుందా? అంటూ హైకోర్టులో వాదోపవాదాలు జరిగాయి.ఇవన్నీ ఇలా ఉంటే ప్రీమియర్ షో రోజు సంధ్యా థియేటర్ కి స్వయానా అల్లు అర్జున్ వెళ్లడంతో.. అక్కడ తొక్కిసలాట జరిగి.. రేవతి అనే వివాహిత మరణించడంతో పాటు ఆమె కొడుకు శ్రీ తేజ్ తీవ్ర గాయాలపాలై ప్రస్తుతం కోమాలోకి వెళ్లడం. అలా వెళ్లడంతో ప్రస్తుతం ఆ ఇంట్లో తీవ్ర విషాదకరమైన వాతావరణం.ఒక పక్క ఈ సినిమా కారణంగా ఒక చావు నమోదైతే.. మీరు సంబరాలు జరుపుకుంటారా? అంటూ సోషల్ మీడియాలో బీభత్సమైన చర్చ. అప్పటికి మైత్రీ మూవీస్ బాలుడి చికిత్స బాధ్యతలు మొత్తం తాము తీసుకుంటామని ప్రకటించినా.. పరిస్థితిలోని తీవ్రత ఎంత మాత్రం తగ్గలేదు. ఈ దుర్ఘటనకు అల్లు అర్జునే కారణమంటూ పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 105 ప్రకారం కేసు నమోదు కాగా.. ఇది రుజువైతే పదేళ్ల జైలు శిక్ష పడే అవకాశం కనిపించడం మరో వివాదాస్పద అంశం.ఇవిలా ఉంటే.. సినిమా బాగుంది బాగలేదు. అన్నది మరో హాట్ టాపిక్. ఒక రెండు మూడు ఎపిసోడ్లు తప్ప సినిమా పెద్ద బాగాలేదనీ. ఈ మాత్రం సినిమాకు ఇంత పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేయడం దండగమారి వ్యవహారమంటూ మరో రచ్చ రచ్చ.పాన్ ఇండియా లెవల్లో పుష్ప సినిమా ప్రదర్శితమవుతున్న హాళ్ళు పూర్తి ఖాళీగా కనిపిస్తున్నాయంటూ ఇంకో ఇష్యూ. సినిమా బాగాలేదు కాబట్టే.. ఇలా జరిగిందంటూ.. కొందరు యాంటీ పుష్పరాజ్ వాయిస్ వినిపిస్తూ గొడవ గొడవ.ఆఖరికి అల్లు అర్జున్‌కి పుష్ప సినిమా ద్వారా జాతీయ ఉత్తమ నటుడు కావడం కూడా వివాదాస్పదంగా మారింది. ఆ టైంలో వచ్చిన పాజిటివ్ కేరెక్టర్ జై భీమ్ కి ఇవ్వాల్సింది స్మగ్లర్ పుష్పరాజ్ కేరెక్టర్ కి అవార్డు ఇవ్వడమేంటని తీవ్ర స్థాయిలో దుమారం చెలరేగింది.ఎప్పుడైతే అల్లు అర్జున్ నంధ్యాల వెళ్లి వైసీపీ లీడర్ కి సపోర్ట్ చేశాడో.. అనాటి నుంచి అల్లు అర్జున్ ఆయన నటించిన పుష్పరాజ్ సినిమా రాజకీయ రంగు పులుముకుని.. తద్వారా జనసేన లీడర్ల నుంచి వార్నింగులు రావడం వరకూ వివాదాల పరంపర ఆగనే లేదు.ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. ఒక సినిమా కారణంగా ఒక నిండు ప్రాణం బలికావడమే అత్యంత విషాదకరమైన వివాదంగా మారింది. మరి ఈ కేసు నుంచి అల్లు అర్జున్ ఎలా బయట పడ్డా.. మృతురాలి ఇంట్లో నెలకొన్న విషాదం.. మాత్రం ఎవ్వరూ పూడ్చలేనిది. ఆ ప్రాణం తిరిగి తీసుకురాలేనిది. ఈ సినిమా మా ఇంటి వినాశనానికే వచ్చిందా? అంటూ.. మృతురాలి అత్తయ్య అనడం అత్యంత బాధాకరం.ఇంటి వారసుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి వైద్యానికి ఎంత మాత్రం సహకరించడం లేదని. అతడు ఇప్పటికీ కోమాలో ఉన్నాడనీ అంటున్నారు వైద్యులు. అప్పటికీ తమపై పడ్డ నింద తుడుచుకోడానికి.. చిత్ర బృందం.. బాలుడున్న ఆస్పత్రికి వెళ్లినా.. ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ పూడ్చలేరన్న అభిప్రాయం వెలువడుతోంది

# రేవంత్ అన్న కంగ్రాట్స్



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అదే విధంగా డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కూడా ఘనంగా చేపట్టనున్నారు. విగ్రహ నమూనాను ప్రభుత్వం విడుదల చేసింది. డిసెంబర్ 9న సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నిండైన రూపంతో కనిపిస్తోంది. ఆకుపచ్చ చీర, చేతిలో వరి, జొన్న, మొక్కజొన్న, సజ్జ కంకులు ఉన్నాయి. పాదపీటంపై ఉద్యమ చిహ్నంగా పిడికిళ్లు కనిపిస్తున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు తెలంగాణ మంత్రులు. ఇందులో భాగంగా మాజీ సీఎం కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ సలహాదారుల వేణుగోపాల్ కేసీఆర్ కు ఆహ్వానం పలికారు. ప్రజా పాలన విజయోత్సవ వేడుకల్లో పాల్గొనాలని, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కూడా పాలు పంచుకోవాలని కోరారు. ఇప్పటికే తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను కలిసి వేడుకల్లో పాల్గొనాలని మంత్రి పొన్నం ఆహ్వానించారు.ఈ తరుణంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహచర మంత్రులు, ఎమ్మెల్యేలకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు వైఎస్ షర్మిల. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ, సంక్షేమ, అభివృద్ధి రాజ్యంగా, తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగడం అభినందనీయం అన్నారు. కాంగ్రెస్ తోనే రాష్ట్రాల అభివృద్ధి. హస్తమే దేశానికి అభయహస్తం అని తన ఎక్స్ లో ట్వీట్ చేశారు.కాగా వైఎస్ షర్మిల మరో ట్వీట్‌లో మాజీ మంత్రి జగన్ ను తీవ్రంగా విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రేషన్ బియ్యం అక్రమాలపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషమంటూ ఆమె ట్వీట్ చేశారు. సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన 17వందల 50 కోట్ల ముదుపులపై విచారణ ఎక్కడని షర్మిల ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్ పై ఎందుకు పెట్టలేక పోతున్నారనీ ఆమె ప్రశ్నించారు. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా అన్న షర్మిల.. మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే, నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా అని ప్రశ్నించారు. మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? అని ట్వీట్‌లో పేర్కొన్నారు. నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారంటూ షర్మిల ప్రశ్నించారు.ఆఖ ప్రతిపక్షంలో ఉండగా.. సెకీతో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని..టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేశారు. గుజరాత్ లో రూపాయి 99 పైసలు దొరికే సోలార్ విద్యుత్‌ను. రాష్ట్ర ప్రభుత్వం 2 రూపాయల 49 పైసలకు ఎలా కొన్నారని ప్రశ్నించారు.

# రాజన్న ఆలయంలో కోడెల అమ్మకాలు

## తప్పుడు వార్తలని వివరణ ఇచ్చిన మంత్రి సురేఖ

**హైదరాబాద్ :** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పారు. ప్రభుత్వం పై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారమవుతున్న తప్పుడు వార్తలను మంత్రి సురేఖ ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మేలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాల పై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది మంత్రి అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వార్తలు వట్టి పుకార్లను మంత్రి సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తుల ను పరిశీలించమని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com